www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

మంగళవారం
03.11.2026

హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ చేయాలి

- నగరంలో ఎక్కడా చెత్త కనిపించొద్దు
- ఇంటింటికీ క్రమం తప్పకుండా సేకరణ
- నిర్మాణాలకు శుద్ధి నీరే వాడాలి
- గ్రీన్ ట్యాంకర్ల పరిధిని పెంచండి
- ఎలివేటెడ్ కారిడార్లతో రద్దీకి చెక్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో..



హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ శాఖ, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో నగర పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారులపై వ్యర్థాలు పేరుకుపోకుండా ఇంటింటికీ నిరంతర చెత్త సేకరణ చేపట్టాలని, నిర్మాణ పనులకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి శాశ్వతంగా ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

- కలంజ్యోతి, హైదరాబాద్



రేపటి కలమంతా AIదే

- మారుతున్న సాంకేతికతతో ముందుకెళ్లాలి
- గ్రామాల్లోనూ ఐటీ విస్తరించాలి
- ఏఐని దుర్వినియోగం చేయొద్దు
- పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3లో..

భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగమేనని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పాలన, విద్యా రంగాలు ముందుకు సాగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గ్రామీణ యువత రూపొందించిన క్యాంపస్ హబ్ ఏఐ ఉత్పత్తుల ఆవిష్కరణ సభలో ఆయన ప్రసంగిస్తూ.. ఐటీ కంపెనీల స్థాపన కేవలం నగరాలకే పరిమితం కాకుండా గ్రామాలకు విస్తరించాలని సూచించారు. ఏఐని మానవాళి శ్రేయస్సు కోసమే సద్వినియోగం చేసుకోవాలని, త్వరలోనే మళ్లీ అధికారంలోకి వచ్చి అన్ని ప్రభుత్వ శాఖలను ఏఐతో అనుసంధానించి పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

- కలంజ్యోతి, హైదరాబాద్



ఇది రేవంత్ తెచ్చిన కరువే

- నీళ్లున్నా మోటార్లు నడపలేదు
- పాలమూరు నీళ్లు ఆంధ్రాకు వదిలారు
- ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి
- రైతు సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారు
- త్వరలోనే కేసీఆర్ రైతు రాజ్యం
- మాజీమంత్రి హరీష్‌రావు

4లో..



మెరుపు వేగంతో పనులు

- గ్రూప్‌లో మెసేజ్ పడితే చాలు
- తక్షణమే స్పందిస్తున్న విద్యుత్ సిబ్బంది

5లో..

- 500 మందితో వాట్సాప్‌తో గ్రూప్
- ఏ కాలనీలో సమస్య వచ్చినా.. జెట్ స్పీడ్‌తో నోటిఫై
- నిత్యం అప్రమత్తంగా క్షేత్రస్థాయి సిబ్బంది
- అంతే వేగంగా కేబుల్, ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు
- సమస్య పరిష్కారమయ్యేదాకా ఎప్పటికప్పుడు అప్‌డేట్
- 11 కేవీ రహమత్‌నగర్ ఫీడర్ సేవలపై అభినందనల జల్లు
- వినియోగదారుల నుంచి వెల్లువెత్తుతున్న ప్రశంసలు

ప్రజా సమస్యల పరిష్కారంలో సాంకేతికతను జోడిస్తే ఫలితాలు ఎంత అద్భుతంగా ఉంటాయో నిరూపిస్తోంది రహమత్‌నగర్ విద్యుత్ విభాగం. కరెంట్ పోయిందని ఆఫీసుల చుట్టూ తిరగడం, హెల్ప్‌లైన్ నంబర్లకు పదేపదే ఫోన్లు చేసి వేచిచూడటం లాంటి పాత పద్ధతులకు స్వస్తి పలికి.. వాట్సాప్ గ్రూపుతో సమస్యలను క్షణాల్లో పరిష్కరిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతోంది. వాట్సాప్‌లో ఒక్క మెసేజ్ పడితే చాలు, నిమిషాల వ్యవధిలోనే క్షేత్రస్థాయికి చేరుకుని చీకట్లను పారద్రోలుతున్న రహమత్‌నగర్ ఫీడర్ సిబ్బంది తీరుపై 'కలంజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
2
మంగళవారం 03.11.2026
www.kalamjyothi.com

హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ చేయాలి

కలంజ్యోతి, హైదరాబాద్ (నవంబర్ 02) : హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూబ్లీ హిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ శాఖ, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో నగర పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారులు, అంతర్గత వీధుల్లో ఎక్కడా వ్యర్థాలు పేరుకుపోవద్దని స్పష్టం చేశారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పారిశ్రామిక వాడల వ్యర్థాల తొలగింపునకు ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ (ఐలా) అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

ఇంటింటికీ క్రమం తప్పకుండా సేకరణ..

ప్రతి కాలనీ, బస్తీలో ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. స్వచ్ఛ నగర నిర్మాణంలో పారిశుద్ధ్య విభాగం నిబద్ధతతో పనిచేయాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వార్డుల వారీగా జవాబుదారీతనం పెంచి క్షేత్రస్థాయి పర్యవేక్షణను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు.

నిర్మాణాలకు శుద్ధి నీరే వాడాలి..

భవన నిర్మాణాలు, పార్కులు, గార్డెనింగ్ వంటి అవసరాలకు తాగునీరు వాడొద్దని, మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నీటినే వినియోగించాలని ముఖ్యమంత్రి తెలిపారు. దీనివల్ల వేలాది గ్యాలన్ల తాగునీటిని ఆదా చేయవచ్చని, ఈ విధానంపై ప్రజలు, నిర్మాణదారుల్లో విస్తృత అవగాహన కల్పించాలని యంత్రాంగాన్ని ఆదేశించారు.

గ్రీన్ ట్యాంకర్ల పరిధిని పెంచండి..

ప్రస్తుతం జలమండలి 19 ఎస్టీపీల ద్వారా 28 ట్యాంకర్లతో అందిస్తున్న గ్రీన్ వాటర్ సేవలను జీహెచ్ఎంసీతో పాటు శంషాబాద్ తదితర సమీప పట్టణ ప్రాంతాలకూ విస్తరించాలని రేవంత్ రెడ్డి సూచించారు. శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని ఉద్యమంలా చేపడితే మహానగరానికి నీటి సమస్యే ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు.

ఎలివేటెడ్ కారిడార్లతో రద్దీకి చెక్.

ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారంగా శాస్త్రీయ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కీలక కూడళ్లలో ఎలివేటెడ్ కారిడార్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిరంతరాయ ప్రయాణానికి సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తేవాలన్నారు. ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతరెడ్డి

కలంజ్యోతి, నర్సాపూర్ (నవంబర్ 03) : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి పిలుపునిచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కాగజ్ మద్దూర్, నర్సాపూర్, పెద్ద చింతకుంట, కాజీపేట గ్రామాలలో కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి గిట్టుబాటు మద్దతు ధర పొందాలని సూచించారు.



రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆదేశించారు. రైతులకు మౌలిక వసతులు కల్పిస్తూ సేకరణను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్ తోపాటు పెద్ద చింతకుంట కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ ఆంజనేయులు, పీఏసీఎస్ సిబ్బంది వెంకటస్వామి, శ్రీనివాస్ కుమార్, గోపాల్, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడే బీజేపీ మహా పాదయాత్ర

కాషాయమయమైన నిర్మల్

కలంజ్యోతి, నిర్మల్ (నవంబర్ 02) : సర్ పట్ల ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న నిర్మల్ పట్టణంలో నిర్వహించనున్న "లోక్‌తంత్ర బచావో - అరాచకత హటావో" మహా పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహా పాదయాత్ర నేపథ్యంలో నిర్మల్ పట్టణం కాషాయ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో కాషాయమయంగా మారింది. నగరమంతా బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు హాజరు కానుండటంతో కార్యక్రమంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల గౌరవం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.నిర్మల్ గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడేలా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.







పట్టభద్రుల ఓటు నమోదు బాధ్యత

రాయిడి దుష్యంత్‌రెడ్డి, గోనె యువరాజు

కలంజ్యోతి, నర్సంపేట (నవంబర్ 02) : గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించడమే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నెహ్రూ నగర్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి పట్టభద్రులను ప్రత్యక్షంగా కలుస్తూ ఓటరు నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచిస్తూ ప్రక్రియను వేగవంతం చేశారు.

అర్హులందరికీ ఓటు హక్కే లక్ష్యం..

నియోజకవర్గంలో అర్హత కలిగిన ఏ ఒక్క పట్టభద్రుడూ ఓటు హక్కుకు దూరం కాకూడదనే దృఢ సంకల్పంతో ఈ నమోదు యజ్ఞం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటూ కీలకమని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టణ ఎన్నికల ఇన్‌చార్జ్‌లు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి, 9వ వార్డు ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్‌లు నాడెం నాగేశ్వర్, బండారి సంతోష్, యువ నాయకులు బత్తిని వంశీ, సత్తు అశోక్, గోవర్ధన్, కమల్ పాల్గొన్నారు.



అందె సుశీలకు ఎమ్మెల్సీ నివాళి

కలంజ్యోతి, చెన్నారావుపేట (నవంబర్ 02) : చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందె వెంకట్రాములు తల్లి అందె సుశీల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, దుగ్గొండి మాజీ వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీ, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, వార్డు సభ్యులు కొల్లూరి మల్లయ్య, వట్టే మధుకర్, కాసాని కుమారస్వామి, ఉడుగుల సాంబయ్య, కొండ్రెడ్డి మహేందర్ రెడ్డి, పవన్ తదితర గ్రామ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
3
మంగళవారం 03.11.2026
www.kalamjyothi.com



రైతులకు వ్యవసాయ అవగాహన సదస్సు

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి

సర్పంచ్ వొల్లాల రజిత వేంకటేశం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (నవంబర్ 02) : రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో రైతులకు ముందస్తు వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసంగి పంటల సాగుపై ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మెరుగైన సాగు పద్ధతులు, ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. రైతు సంక్షేమమే లక్ష్యం, వ్యవసాయ అభివృద్ధే ధ్యేయం అనే నినాదంతో సాగిన ఈ సదస్సులో రైతులకు అవసరమైన విలువైన సూచనలు, సలహాలు అందించారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు..

సదస్సులో మండల వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం తో యాసంగి పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను వివరించారు. భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉన్నందున నీటి వినియోగంలో రైతులు తప్పనిసరిగా పొదుపు పాటించాలని, పరిస్థితులకు అనుగుణంగా ప్ర త్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించా లని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకో వడం ద్వారా సాగు ఖర్చులు, పంట నష్టాలను తగ్గించుకొని మెరుగైన దిగుబడులు సాధించవ చ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మారుతి, ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, పాలకవర్గ సభ్యుడు చొప్పరి సాయిలు, సీఆర్‌పీ అమీదా, కారోబార్ కిరణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



రేపటి కలమంతా AIదే

కలంజ్యోతి, హైదరాబాద్ (నవంబర్ 02) : భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సు (ఏఐ) చుట్టూనే తిరగనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నానక్‌రామ్‌గూడలోని షెరటాన్ హోటల్‌లో గ్రామీణ యువకులు రూపొందించిన క్యాంపస్ హబ్ ఏఐ ఉత్పత్తిని ఆయన ఆవిష్కరించారు. ప్రపంచంలో ఏఐ యుగం శరవేగంగా విస్తరిస్తోందని, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా విద్యావ్యవస్థ, పాలనా రంగాలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీ విభాగానికి పెద్దపీట వేసి, సిరిసిల్లలోని ఒక గ్రామంలో వ్యవసాయ పంటల సాగు అవగాహనకు ఏఐని ప్రయోగించామని గుర్తుచేశారు.

గ్రామాల్లోనూ ఐటీ విస్తరించాలి..

పల్లెటూరి నేపథ్యం నుంచి వచ్చిన మిత్రులు కలసి ఏఐ వేదికను అభివృద్ధి చేయడం అభినందనీయ మని కేటీఆర్ కొనియాడారు. గ్రామీణ యువత తలచుకుంటే సొంత ఊళ్లలోనే స్టార్టప్‌లు, ఐటీ కంపెనీలను నిర్మించవచ్చని, పరకాలలో రాకేశ్



అనే యువకుడు ఐటీ సంస్థను నెలకొల్పి ఆదర్శం గా నిలిచారని ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడమే లక్ష్యం కావాలన్నారు.

ఏఐని దుర్వినియోగం చేయొద్దు..

కృత్రిమ మేధస్సును మానవాళి శ్రేయస్సు కోసం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు పనుల కోసం దుర్వినియోగం చేస్తే తీవ్ర నష్టాలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. నూతన పరి శోధనలకు ప్రస్తుత ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో రెండేళ్ల తర్వాత మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, తమ ప్రభుత్వం రాగానే అన్ని శాఖలను ఏఐతో అనుసంధానం చేసి వేగ వంతమైన, పారదర్శకమైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

చిరువ్యాపారులకు గడువు ఇవ్వాలి

పర్సనల్ బాండ్ రాసిచ్చేందుకు సిద్ధం

కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (నవంబర్ 02) : కొల్లాపూర్ చౌరస్తాలో చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న నిరుపేద మహిళలకు కనీసం రెండు నెలల పాటు వ్యాపారాలు కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ, సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదిల రామయ్య ఆధ్వర్యంలో మహిళా వ్యాపారులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎల్‌నినో పరిస్థితులు, గ్రీన్‌జోన్ అంశాలను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథం తో తమకు వ్యాపారాలు కొనసాగించే అవకాశం కల్పించాలని కోరగా, అక్కడ వ్యాపారాలు సాధ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిపై నాయకులు స్పందిస్తూ కనీసం రెండు నెలల గడువు ఇవ్వాలని కోరగా, నాయకులు వ్యక్తిగత బాండ్ రాసిస్తే సమయం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు. పేద మహిళల జీవనోపాధి కోసం తాము బాండ్ రాసివ్వడానికి సిద్ధంగా ఉన్నామని వారు ప్రకటించారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై మౌనమేల?

పేదలు జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారాలపై అధికారులు నోటీసులు జారీ చేస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు, అనధికార నిర్మాణాల పేరుతో వేధిస్తున్నారని నాయకులు మండిపడ్డారు. అదే ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న ఇతర నిర్మాణాల విషయంలో అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. నాగర్‌క



ర్నూల్‌లో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. పేద చిరు వ్యాపారులకు ఒక న్యాయం, అధికార పార్టీకి మరో న్యాయమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై విచారణ జరపాలి.

కల్వకుర్తిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించిన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను అధికార పార్టీ నాయకులకే కేటాయించారన్న అంశంపై కలెక్టర్ తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే నాగర్‌కర్నూల్ పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో నిరుపేద మహిళలు, నిరాశ్రయులకు ప్రాధాన్యత ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు, కౌన్సిలర్ల అనుచరులకే కేటాయించారని ఆరోపించారు. గతంలో రూపొందించిన లబ్ధిదారుల జాబితాతోనే డ్రా నిర్వహించి పేదలకు అన్యాయం చేశారని, ఈ పూర్తి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

ప్రభుత్వమే షెడ్లు నిర్మించి ఇవ్వాలి..

కొల్లాపూర్ చౌరస్తా గ్రీన్‌జోన్ పరిధిలో ఉన్నందున అక్కడి పేదల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వమే షెడ్లు నిర్మించి ఇవ్వాలని నాయకులు సూచించారు. కలెక్టర్ అధికార పార్టీకి కాకుండా ప్రజల పక్షాన, నిరుపేదల పక్షాన నిలవాలని కోరారు. ప్రజావాణి కేవలం వినతిపత్రాల సేకరణకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా మారాలన్నారు. మహిళల జీవనోపాధిని దెబ్బతీయకుండా డబ్బాలను తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదిల రామయ్యతో పాటు మహిళా చిరు వ్యాపారులు పద్మ, శోభారాణి, శ్రావణి, రేణమ్మ, బాలిశ్వరమ్మ, గీత, ఉమాదేవి, లావణ్య, నిరంజన్, శివలీల, శేఖర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఐక్యం చేసి పార్టీని బలోపేతం చేస్తాం

మహిళా మోర్చా కమిటీ ఎన్నిక


కలంజ్యోతి, ఇల్లంతకుంట (నవంబర్ 02) : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా మండల ఉపాధ్యక్షురాలిగా గూడెల్లి స్వప్న, ప్రధాన కార్యదర్శిగా ఎండ్ర ప్రమోదలను నియమిస్తూ సీనియర్ నాయకుల సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గూడెల్లి స్వప్న, ఎండ్ర ప్రమోద మాట్లాడుతూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని మహిళలను ఐక్యం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని, బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టంగా బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు ముత్తక్క, మండల కార్యదర్శి అలువాల భారతి, బీజేపీ రాష్ట్ర నాయకుడు మేకల మల్లేశం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, మండల నాయకులు మారవేణి శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 03.11.2026
4
www.kalamjyothi.com



ఇది రేవంత్ తెచ్చిన కరువే



కలంజ్యోతి, వనపర్తి (నవంబర్ 02) : రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు కాలం తెచ్చిన కరువు కాదని, కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనం వల్లనే రైతాంగానికి ఈ దుస్థితి దాపురించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల మహాసభలో ఆయన ప్రసంగించారు. శ్రీశైలానికి 221 టీఎంసీల వరద వచ్చినా పాలమూరు, కల్వకుర్తి మోటార్లను పూర్తిస్థాయిలో నడపలేదని విమర్శించారు. 24 గంటలు నడపాల్సిన మోటార్లను తొమ్మిది గంటలే నడిపి 14 గంటలు బంద్ పెట్టడం వల్లే చెరువులు, పొలాలు ఎండిపోయాయని ధ్వజమెత్తారు.

పాలమూరు నీళ్లు ఆంధ్రాకు వదిలారు..

పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టి కృష్ణా జలాలను పక్క రాష్ట్రానికి తరలించారని హరీశ్‌రావు ఆరోపించారు. చంద్రబాబు నాయుడు మెప్పు కోసమే పోతిరెడ్డిపాడు, రాయలసీమ లిఫ్ట్ ద్వారా ఆంధ్రాకు నీటిని పారించారని విమర్శించారు. 70 కిలోమీటర్ల దూరంలోని వనపర్తికి నీళ్లివ్వడం చేతగాని ప్రభుత్వం, 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి నీళ్లు తరలిస్తుంటే చోద్యం చూస్తోందన్నారు. జూరాల నుంచి మరో 15 రోజుల పాటు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి..

రాష్ట్రంలో నీరు, విద్యుత్ అందక 24 లక్షల 30 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయినట్లు స్వయంగా ప్రభుత్వమే అంగీకరించిందని తెలిపారు. ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించి చేతులు దులుపుకోవడం కాదని, నష్టపోయిన రైతులకు ఎకరాల వారీగా నష్టపరిహారం చెల్లించాలని, కూలీలకు రూ.12 వేల భరోసా సాయం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ తీసుకుని కేంద్ర అధ్యయన బృందాన్ని రప్పించి కేంద్ర నిధులతో రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు.

రైతు సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారు..

రైతులను ఆదుకోవడం మానేసి మియాపూర్ భూములు అమ్ముకోవడంలోనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే మూడు పంటల రైతుబంధును ఎగ్గొట్టారని, రైతుబీమాను గాలికొదిలేసి రుణమాఫీని సగమే చేశారని విమర్శించారు. ఎరువుల కోసం మళ్లీ చెప్పులు క్యూలో పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే మళ్లీ కేసీఆర్ రైతు రాజ్యం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు మరి జనార్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

తెలంగాణ రక్షణ సేన మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బోడ అనిల్‌కుమార్

కలంజ్యోతి, నర్సంపేట (నవంబర్ 02) : నర్సంపేట బస్టాండ్ సర్కిల్ సమీపంలో తెలంగాణ రక్షణ సేన మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ అధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయించారు. అనంతరం డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని అర్హులైన వారు నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రతినెలా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన శాసనమండలిలో చిత్తశుద్ధితో పోరాడుతుందని స్పష్టం చేస్తూ, పట్టభద్రులంతా ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు అరుణ్, విజ్ఞాన్ రెడ్డి, సందీప్, మహేందర్, సంతోష్, తరుణ్, దేవేందర్, సురేష్, విగ్నేష్, నరేష్, నాగరాజు, అభిషేక్ రెడ్డి, సాయి వంశీ, కిషన్, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నిలదీయాలి

1వ వార్డు మాదన్నపేటలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కడారి కుమారస్వామి



కలంజ్యోతి, నర్సంపేట (నవంబర్ 02) : నర్సంపేట పట్టణంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు యువతకు పిలుపునిచ్చారు. నర్సంపేట ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఒకటో వార్డు మాదన్నపేటలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కడారి కుమారస్వామి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించగా, యువత ఉత్సాహంగా పాల్గొని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ఎమ్మెల్సీ ఇన్‌చార్జీలు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. యువత, పట్టభద్రులు తమ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పెసరు శ్యాంరాజ్యం, ఉపసర్పంచ్ మారపాక నరసయ్య, యూత్ అధ్యక్షుడు పుట్ట విక్రమ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రావుల రాకేష్, యూత్ సభ్యులు సురేందర్, రమేష్, కుమార్, విక్రమ్, వీరస్వామి, పరమేష్, సాగర్, వంశీ, సురేష్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం

కలంజ్యోతి, హన్మకొండ (నవంబర్ 02) : హన్మకొండ మండలంలోని నస్తీపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాడు విద్యార్థులకు అల్పాహార పథకాన్ని గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉప సర్పంచ్ మహేందర్ పటేల్ మాట్లాడుతూ, పల్లెల్లో కూలీ పనులకు వెళ్లే తల్లులు ఉదయాన్నే పిల్లలకు అల్పాహారం అందించలేకపోవడంతో విద్యార్థులు అర్ధాకలితో చదువుపై శ్రద్ధ చూపలేక వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు చిన్నారుల మెరుగైన ఆరోగ్యం కోసం పౌష్టికాహారం కూడా అంతే ముఖ్యమని భావించి ఈ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లోకనాధం మాట్లాడుతూ, పాఠశాలలో మొదటి రోజు దోశ, చట్నీ, సాంబార్, రెండో రోజు మిల్లెట్ ఇడ్లీ, సాంబార్, మూడో రోజు పూరీ, మిక్స్‌డ్ వెజ్ కర్రీ, నాలుగో రోజు బోండా, చట్నీ, సాంబార్, ఐదో రోజు ఇడ్లీ, చట్నీ, సాంబార్, ఆరో రోజు ఉప్మా, చట్నీ, సాంబార్ అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉపసర్పంచ్ మహేందర్ పటేల్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ప్రధానోపాధ్యాయులు లోకనాధం, ఉపాధ్యాయులు నరేష్, లక్ష్మీ బాయి, బాలమ్మ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా నందానాయక్



హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటం

కలంజ్యోతి, చెన్నారావుపేట (నవంబర్ 02) : చెన్నారావుపేట మండలంలో లంబాడీల హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమాలను గుర్తించి లంబాడి హక్కుల పోరాట సమితి నూతన మండల అధ్యక్షుడిగా గుగులోత్ నందా నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని 16 చింతలతండాకు చెందిన గుగులోత్ నందా నాయక్ గత కొన్నేళ్లుగా లంబాడీల హక్కుల సాధన కోసం వివిధ ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన సమాజ సేవలను గుర్తించిన సమితి జాతీయ నాయకత్వం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు భూక్య జగన్ నాయక్ తదితరులు నందా నాయక్‌ను మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు నందా నాయక్ మాట్లాడుతూ, లంబాడీల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని, గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా రాజీలేని పోరాటం సాగిస్తానని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జగన్ నాయక్, బాదావత్ వీరన్న నాయక్, బానోత్ సుక్య నాయక్, లక్ష్మణ్, హరిలాల్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలం జ్యోతి
తెలుగు దినపత్రిక
5
మంగళవారం 03.11.2026
www.kalamjyothi.com



మెరుపు వేగంతో పనులు

ప్రజా సమస్యల పరిష్కారంలో సాంకేతికతను జోడిస్తే ఫలితాలు ఎంత అద్భుతంగా ఉంటాయో నిరూపిస్తోంది రహమత్‌నగర్ విద్యుత్ విభాగం. కరెంట్ పోయిందని ఆఫీసుల చుట్టూ తిరగడం, హెల్ప్‌లైన్ నంబర్లకు పదేపదే ఫోన్లు చేసి వేచిచూడటం లాంటి పాత పద్ధతులకు స్వస్తి పలికి.. వాట్సాప్ గ్రూపుతో సమస్యలను క్షణాల్లో పరిష్కరిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతోంది. వాట్సాప్‌లో ఒక్క మెసేజ్ పడితే చాలు, నిమిషాల వ్యవధిలోనే క్షేత్రస్థాయికి చేరుకుని చీకట్లను పారద్రోలుతున్న రహమత్‌నగర్ ఫీడర్ సిబ్బంది తీరుపై 'కలంజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.



తెలంగాణం, హైదరాబాద్ (నవంబర్ 02) : కరెంట్ పోయిందని వాట్సాప్‌లో ఒక్క మెసేజ్ పెడితే చాలు, నిమిషాల వ్యవధిలోనే విద్యుత్ సిబ్బంది వాలిపోయి సరఫరాను పునరుద్ధరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. 33/11 కేవీ కళ్యాణ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రహమత్‌నగర్ ఫీడర్ అధికారులు సాంకేతికతను జోడించి అందిస్తున్న సేవలు ప్రజలకు కొండంత అండగా మారాయి. బెంగళూరు బేకరీ ఎదురుగా ఉన్న హోలీ ఫ్యామిలీ చర్చ్ గల్లీ, న్యూ లక్ష్మి ప్రైమరీ స్కూల్ ఎదురుగా దయాకర్ కిరాణా షాప్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే స్థానికులు ఫీడర్ వాట్సాప్ గ్రూప్‌లో సమాచారం చేరవేశారు.

నిత్యం అప్రమత్తంగా క్షేత్రస్థాయి సిబ్బంది..

కాలనీవాసుల నుంచి సందేశం రాగానే విద్యుత్ సిబ్బంది నోటెడ్ అంటూ వెంటనే రిప్లై ఇచ్చి రంగంలోకి దిగుతున్నారు. హోలీ ఫ్యామిలీ చర్చ్ లైన్‌లో కరెంట్ నిలిచిపోయిన ఘటనలో పరిశీలించగా ఎల్‌టీ బంచ్ కేబుల్ కాలిపోయినట్లు గుర్తించారు. ఎండైనా, వానైనా, ఏ సమయమైనా సరే క్షణాల్లో అలర్ట్ అయి సమస్య మూలాలను పసిగడుతూ విద్యుత్ కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు.

క్షేత్రస్థాయిలో వేగంగా కేబుల్ మరమ్మతులు..

కాలిపోయిన కేబుల్ లైన్‌ను మార్చేందుకు సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు. వర్క్ అండర్ ప్రాసెస్ అంటూ పనుల పురోగతిని గ్రూప్‌లో తెలియజేస్తూనే, కొత్త లైన్‌ను అమర్చి కేవలం కొద్ది నిమిషాల్లోనే కరెంట్‌ను పునరుద్ధరించారు. గంటల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఇంత వేగంగా సమస్యను కొలిక్కి తేవడం క్షేత్రస్థాయి అధికారుల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

వినియోగదారుల నుంచి వెల్లువెత్తుతున్న ధన్యవాదాలు..

తమ సమస్యను క్షణాల్లో పరిష్కరించినందుకు కాలనీవాసులు వాట్సాప్ గ్రూప్ వేదికగానే సిబ్బందికి, అధికారులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నారు. నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్న రహమత్‌నగర్ విద్యుత్ సిబ్బంది పనితీరు ఇతర ప్రాంతాలకూ ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు కొనియాడుతున్నారు.

500 మంది వారధిగా వాట్సాప్ గ్రూప్

రహమత్‌నగర్ ఫీడర్ పరిధిలోని కాలనీవాసులను సమన్వయం చేస్తూ దాదాపు 500 మంది వినియోగదారులతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపును నడుపుతున్నారు. నిత్యం ఏ గల్లీలో చిన్న సమస్య వచ్చినా, ఫ్యూజ్ పోయినా, లోవోల్టేజ్ తలెత్తినా వినియోగదారులు నేరుగా ఈ గ్రూప్‌లోనే మెసేజ్ చేస్తున్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, ఫోన్ కాల్స్ కలవలేదన్న ఆందోళన లేకుండా ప్రజలకు, సిబ్బందికి మధ్య ఈ వేదిక ఒక వారధిలా నిలుస్తోంది.



వాట్సాప్ గ్రూపుల నుంచి లెఫ్ట్ కావొద్దు

బంజారాహిల్స్ డీఈ హన్మంత్‌రెడ్డి ప్రత్యేక ఆలోచనతో బంజారాహిల్స్ పరిధిలోని వినియోగదారులకు 24 గంటలు తక్షణ సేవలు అందించేందుకు 196 వాట్సాప్ గ్రూపులను ప్రారంభించాం. ప్రతి గ్రూపులో మేం 16 మంది అధికారులం అందుబాటులో ఉంటాం. సమస్యపై వినియోగదారుడు గ్రూప్‌లో సందేశం పోస్ట్ చేయగానే, మాలో ఏ ఒక్కరం చూసినా వెంటనే స్పందించి పరిష్కార పనులు మొదలుపెడతాం. వినియోగదారులెవరూ గ్రూపుల నుంచి లెఫ్ట్ కాకుండా, సమస్యల సత్వర పరిష్కారానికి ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోండి.



- తిరుపతిరావు, క్రిష్ణానగర్ ఏఈ

సమస్య పరిష్కారమయ్యేదాకా ఎప్పటికప్పుడు అప్‌డేట్..

పని ఎక్కడిదాకా వచ్చింది, సరఫరా ఎప్పుడు మొదలవుతుందనే వివరాలను ఎప్పటికప్పుడు గ్రూప్‌లో లైవ్ అప్‌డేట్స్ ఇస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నారు. విద్యుత్ పునరుద్ధరణ కాగానే సప్లై రీస్టోర్డ్ అంటూ అధికారికంగా సందేశం పంపుతున్నారు. ఈ తరహా పారదర్శక పద్ధతి వల్ల ప్రజలకు ఎదురుచూపుల భారం తప్పడంతో పాటు అధికారుల పనితీరుపై పూర్తి భరోసా ఏర్పడుతోంది.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
6
మంగళవారం 03.11.2026
www.kalamjyothi.com



ఓటరు నమోదు బాధ్యతగా చేపట్టాలి

- అర్హులైన ప్రతి పట్టభద్రుడిని నమోదు చేయించాలి
- పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి
- పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయాలి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



కలంజ్యోతి, నెక్కొండ (నవంబర్ 02) : రానున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెక్కొండ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నెక్కొండ మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

గ్రామాల్లో ఓటరు నమోదు వేగవంతం చేయండి..

ఓటరు నమోదు గడువుకు కేవలం నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రతి కార్యకర్త ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు. ఇంకా ఓటరుగా నమోదు కాని పట్టభద్రులను గుర్తించి, వారికి అవసరమైన సమాచారం అందించి నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, వైద్యులు, ఇంజినీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇతర రంగాలకు చెందిన పట్టభద్రులను నేరుగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి..

సమావేశం ప్రారంభంలో స్వర్గీయ నేత, ఓరుగల్లు ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డిని స్మరించుకుంటూ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి ఎన్నికలో పెద్ది సుదర్శన్ రెడ్డి తమతో ఉండేవారని, ఆయన లేకుండా సమావేశంలో మాట్లాడాల్సిన రోజు వస్తుందని తాను ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజల కోసం, పార్టీ కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి..

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. నిరుద్యోగ యువతకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని, ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు పట్టభద్రుల మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ, పంచాయతీరాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యుడు గటిక అజయ్ కుమార్, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ నబీ, మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, గుంటుక సోమయ్య, తాటిపల్లి శివకుమార్, కట్కూరి నరేందర్ రెడ్డి, హరికిషన్ నాయక్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జీలు, యువజన నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, గ్రామస్థాయి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

కలంజ్యోతి, ఇల్లంతకుంట (నవంబర్ 02) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక, సోమరంపేట, జంగంరెడ్డిపల్లి, ముస్కాన్‌పేట గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడంతోపాటు వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.



సజావుగా కొనుగోళ్లు సాగేలా చూడాలి

కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని కేంద్రాల నిర్వాహకులను చైర్మన్ వెంకటరమణారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాస తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ముస్కాన్‌పేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఇల్లంతకుంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, జంగంరెడ్డిపల్లి సర్పంచ్ పండుగ సునీత, సోమరంపేట సర్పంచ్ కేతిరెడ్డి భారతవ్వలక్ష్మారెడ్డి, రేపాక సర్పంచ్ కాత మల్లేశం పాల్గొన్నారు. అలాగే సంఘ డైరెక్టర్లు సింగిరెడ్డి లక్ష్మి, ఏలేటి మాధవరెడ్డి, ఎలుక అనిల్‌కుమార్, ఒగ్గు రమేష్, సొల్లు కవిత, ముకిస ఎల్లారెడ్డి, గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సహకార సంఘ సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ ఫలితాలకు సమష్టి కృషి

ప్రత్యేక తరగతులకు విద్యార్థులను పంపించండి

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి

కలంజ్యోతి, చెన్నారావుపేట (నవంబర్ 02) : చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, రాబోయే వార్షిక పరీక్షల సన్నద్ధతపై సమగ్రంగా చర్చించారు. ఎస్ఏ1 పరీక్షల ఫలితాలను విశ్లేషించి విద్యార్థుల విద్యా స్థాయిని అంచనా వేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. నవంబర్ 2 నుంచి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గంట చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఇంటి వద్ద చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి స్తూ విద్యార్థులను సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని సూచించారు. అనంతరం క్లాస్ టీచర్లు నల్లతీగల యాకయ్య, మాటూరి సూరిబాబు మాట్లాడుతూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వెల్లడించి పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఘనంగా ఆత్మల పండగ

పూర్వీకులను స్మరిస్తూ ప్రత్యేక పూజలు

సంప్రదాయాల పరిరక్షణే పండగ ఉద్దేశం

కలంజ్యోతి, చెన్నారావుపేట (నవంబర్ 02) : చెన్నారావుపేట మండలంలోని తిమ్మారాయినీపహాడ్ గ్రామంలో ఆత్మల పండగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పూర్వీకులను స్మరించుకుంటూ ప్రత్యేక పూజలు చేసి, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామంలోని కుటుంబాలు తమ ఇళ్లలో పూర్వీకుల చిత్రపటాల ఎదుట నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఒకచోట చేరి పూర్వీకుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని కొనసాగిస్తూ భావితరాలకు మన సంప్రదాయాల విశిష్టతను వివరించారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, పూర్వీకులను గౌరవించడం, కుటుంబ బంధాలను బలోపేతం చేసుకోవడం, మన సంస్కృతి-సంప్రదాయాలను పరిరక్షించుకోవడమే ఈ పండగ ముఖ్య ఉద్దేశమని గ్రామస్థులు తెలిపారు.



కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

7

మంగళవారం 03.11.2026

www.kalamjyothi.com



విధి నిర్వహణే కాదు... ఆరోగ్యం కూడా ముఖ్యం

కలెక్టర్ భవేష్ మిశ్రా

కలంజ్యోతి, నిర్మల్ (నవంబర్ 02): ఉద్యోగులంతా విధి నిర్వహణతో పాటుగా తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. కలెక్టరేట్ ఉద్యోగుల కోసం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్లోని అధికారులు, ఉద్యోగులంతా వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. మనకు తెలియకుండానే మనలోపల ఎన్నో అనారోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని, ముందుగానే పరీక్షలు చేసుకొని అనారోగ్య సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఎంతో మేలు ఉంటుందన్నారు. తగిన మందులు, జాగ్రత్తలు, జీవనశైలిలో మార్పుల ద్వారా మంచి ఆరోగ్యకర జీవితాన్ని పొందవచ్చునని చెప్పారు. ఎవరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని వివరించారు.ప్రతి రోజు శారీరక వ్యాయామాలు, యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ ఉద్యోగులంతా రక్త పరీక్షలు పూర్తి చేసుకునే వరకు వైద్య శిబిరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించండి

- అవసరమైతే అడహాక్ కమిటీ ఏర్పాటు చేయాలి
- బైలా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్యవర్గం
- రెండేళ్ల పదవీకాలం ముగిసినా ఎన్నికల ఊసే లేదు
- సభ్యుల హక్కులకు భంగం.. నిర్వహణపై అనుమానాలు
- హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు టీడీఎంయూ వినతిపత్రాలు

కలంజ్యోతి, హన్మకొండ (నవంబర్ 02) : గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ డిజిటల్ మీడియా యూనియన్ (టీడీఎంయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పేయి, సత్యశారదలను యూనియన్ నేతలు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రెస్‌క్లబ్ బైలా ప్రకారం కార్యవర్గం పదవీకాలం రెండేళ్లు మాత్రమేనని, గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడం సభ్యుల హక్కులకు విఘాతమని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌కు 2022 డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయని, ఈ లెక్కన 2024 డిసెంబర్‌తోనే ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం ముగిసిందని కలెక్టర్లకు వివరించారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా కార్యవర్గం కొనసాగుతుండటంపై సభ్యుల్లో ఆందోళన నెలకొందన్నారు. క్లబ్ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలంటే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.

అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలి..

ఎన్నికల జాప్యంపై ప్రస్తుత కార్యవర్గం నుంచి వివరణ తీసుకోవాలని, అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే బైలా నిబంధనల ప్రకారం అడహాక్ కమిటీని ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అరెల్లి కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన నాగరాజు, కోశాధికారి పల్లె రవి వంశీ మోహన్, ఉపాధ్యక్షుడు మోహన్ రావు, సహాయ కార్యదర్శి బూర నగేష్, కార్యవర్గ సభ్యులు సలెందర్ రవీందర్, ముల్క రవి, దాసరి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందితో సొంత పనులా?

విధులకు ఆటంకంపై గ్రామస్థుల ఆగ్రహం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (నవంబర్ 02) : ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన సేవలు అందించాల్సిన గ్రామపంచాయతీ సిబ్బందిని కొందరు స్థానిక నాయకులు తమ వ్యక్తిగత పనులకు ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజా సేవలకు కేటాయించిన పంచాయతీ ఉద్యోగులను ఇలా ప్రైవేట్ అవసరాలకు మళ్లిస్తే గ్రామంలోని పారిశుద్ధ్యం, ఇతర అత్యవసర సేవలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా పర్యవేక్షించాలని, ప్రభుత్వ సిబ్బందిని నాయకులు సొంత పనులకు వాడుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.





చౌటుప్పల్‌లో జోగిని హత్య

నిర్మల్‌లో పట్టుబడిన నిందితులు

భారీగా నగలు, నగదు స్వాధీనం

కలంజ్యోతి, నిర్మల్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో గత నెల 31 న హత్యకు గురైన జోగిని రాళ్లబండి సుధాకర్ స్వామి(50) కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హత్య చేసి మధ్యప్రదేశ్ కు పారిపోతున్న నిందితులను నిర్మల్ పోలీసులు ఆదివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వారి వద్దనుంచి భారీ మొత్తంలో నగలు, నగదు పోలీసులు స్వాధీనపరచుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గత 31న జోగినిని హత్య చేసిన కేసులో మధ్యప్రదేశ్ కు చెందిన నిందితులు నగలు, నగదు దోచుకుని మధ్యప్రదేశ్ కు పారిపోతుండగా పట్టుబడ్డారు. సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, నిర్మల్ రూరల్ ఎస్సై లింబాద్రి తమ సిబ్బందితో కలిసి గంజాల్ టోల్ ప్లాజా వద్ద ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న నిందితులు పోలీసుల తనిఖీని గమనించి తప్పించుకునే యత్నం చేసారు.సిఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై లింబాద్రి ఆధ్వర్యంలో సిబ్బంది వారిని వెంబడించి చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి సుమారు 1.4 కిలోగ్రాముల బంగారం, 3 కిలోగ్రాముల వెండి తో పాటు రూ.9 లక్షల నగదుతో పాటు వారు ప్రయాణిస్తున్న టాటా హారియర్ వాహనాన్ని స్వాధీన పరచుకున్నారు. నిందితులను, పట్టుబడిన నగలు, నగదును యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.







కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

కంఫర్ట్ జోన్ దాటితేనే విజయం

సౌకర్యవంతమైన పరిధి (కంఫర్ట్ జోన్) దాటి బయటకు వచ్చినప్పుడే అసలైన విజయం దక్కుతుందని కథానాయిక కయ్యదు లోహర్ పేర్కొన్నారు. ప్రముఖ ట్రావెల్ వ్లాగర్ ఇవా జుబెక్‌ను ఉద్దేశించి ఆమె పెట్టిన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇవా ధైర్యం, జీవనశైలి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని, జీవితాన్ని సాహసోపేతంగా గడపడం ఆమెను చూసే నేర్చుకున్నానని తెలిపారు. ప్రపంచాన్ని మరింత విస్తృతంగా చూడాలనే తపనను ఆమె పెంచారని, భవిష్యత్తులో ఎప్పటికైనా ఆమెతో కలిసి సాహసయాత్ర చేయడమే తన కల అని కయ్యదు లోహర్ వెల్లడించారు. ప్రస్తుతం ఆమె 'సూర్య-48', 'మంజునథి' చిత్రాలతో బిజీగా ఉన్నారు.

Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.